మాయిబల్ సాహిత్యంపై విమర్శ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-10-2025,శనివారం




## నేడు గ్రూప్2 నియామక పత్రాల పంపిణీ చేయనున్న - సీఎం

**హైదరాబాద్, అక్టోబర్18:** తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వఉద్యోగ నియామకాలప్రక్రియ వేగం పుంజుకుంటోంది.ముఖ్యంగా గ్రూప్2 ఉద్యోగాలకు ఎంపికైనఅభ్యర్థులకు ఇవాళఎంతో ప్రతిష్ఠాత్మకమైన రోజు.సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వారికి నియామక పత్రాలను అందజేయనున్నారు. సాయంత్రం 5గంటలకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు.మొత్తం 783 మంది అభ్యర్థులు ఎంపికై,ప్రభుత్వ సేవల్లో అడుగుపెట్టబోతున్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన ఈ అభ్యర్థులు పలు విభాగాల్లో పనిచేయనున్నారు.ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. అభ్యర్థుల నియామకాన్ని సక్రమంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు ఏర్పాట్లు పూర్తి చేశాయి.ఖాళీగా ఉన్న పోస్టులను విభాగాల వారీగా గుర్తించి,ఆ ప్రకారమే నియామకాలు చేపట్టారు.గ్రూప్2 పోస్టులు రాష్ట్ర పరిపాలనలో కీలకమైనవి కావడంతో,ఈ నియామకాలతో ప్రభుత్వ యంత్రాంగం మరింత బలోపేతం కానుందని అధికారులు చెబుతున్నారు. ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు తమ సేవల ద్వారా ప్రజలకు చేరువ కావాలని, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వం సూచించనుంది.2తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు స్పష్టం చేశారు.టీఎస్‌పీఎస్సీ లో గతంలో జరిగిన ప్రశ్నాపత్రలీక్ ఘటనలకారణంగా నిలిచిపోయినని యామకాలను పునరుద్ధరించి, న్యాయంగా ఎంపికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రూప్2 అభ్యర్థుల నియామకంతో పాటు,త్వరలో గ్రూప్1,గ్రూప్3,పోలీసు,టీచింగ్ పోస్టుల నియామకాలు కూడా పూర్తి స్థాయిలోజరగనున్నాయి.దీంతో రాష్ట్రంలో వేలాదియువతకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించే అవకాశముం దని అధికార వర్గాలు తెలిపాయి.

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ రమేష్ ప్రమాణం



**విజయవాడ, అక్టోబర్18:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.హైకోర్టు మొదటి కోర్టు హాల్లో నిర్వహించిన కార్యక్రమం మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు,హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాస్,అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబ శివప్రతాప్,రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థసారథి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్,పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం అదనపు న్యాయమూర్తులతో కలిపి 30 మంది ఉన్నారు. ఈ ముగ్గురు జడ్జీల రాకతో సంఖ్య 33కు చేరింది.




## కొనసాగుతున్న బీసీ సంఘాల రాష్ట్ర బంద్

**హైదరాబాద్, అక్టోబర్18:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్రబంద్ ఉద్రిక్తత వాతావరణంలో కొనసాగుతోంది.42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ,బీసీ సంఘాలు ఈ రోజు ఉదయం 4 గంటల నుంచే బంద్ అమలు ప్రారంభించాయి.రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల నేతలు,కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఆర్టీసీ డిపోలకు వెళ్లి బస్సులను అడ్డుకోవడం, రోడ్డు రోకోలు చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.దీంతో పలుచోట్ల రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది.ప్రజలు ఆవసరమైన ప్రయాణాలు మినహా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ బంద్‌కు ప్రభుత్వాన్ని సహా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం విశేషం.అధికార కాంగ్రెస్ పార్టీ,అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా బంద్‌కు మద్దతు ప్రకటించాయి.దీంతో ప్రజల్లో ఒక సందిగ్ధ వాతావరణం నెలకొంది. అన్ని పార్టీలు మద్దతు ఇస్తే,ఈ బంద్ ఎవరిపై జరుగుతోందనే ప్రశ్న కూడా చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ బీసీ సంఘాలు తమ ప్రధాన డిమాండ్ అయిన 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్నాయి.ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు,ధర్నాలు కొనసాగుతున్నాయి.ఇక బంద్ ప్రభావం సాధారణ ప్రజలపై కూడా పడుతోంది.మెడికల్ షాపులు,అంబులెన్సులు వంటి అత్యవసర సేవలు మినహా మిగతా >>2

## ఉప్పాడ మత్స్యకారుల కోసం 100 రోజుల ప్రణాళిక



**విజయవాడ, అక్టోబర్18:**ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగం,శాస్త్రవే త్తలతో చర్చించారు. క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి,మత్స్యశాఖ ఉన్నతాధికా రులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్ష నిర్వహించారు.మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు,మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికా రులతో పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు.కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగు పర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని సూచించారు.చేపల వేట సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్చలు ముఖ్యంగా చేపల వేటలో మెల కువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని తెలిపారు.వీటితోపాటు మత్స్య సంపదను పెం పొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎం ఎఫ్గర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు.ఆయన సూచనలను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్,కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,ఎస్పీ బిందు మాధవ్,పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొ న్నారు.

100 రోజుల సమయం ఇవ్వాలి: ఇటీవల ఉప్పాడలో పర్యటించిన పవన్ కల్యాణ్ ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ను కచ్చితంగా నిర్మి స్తామని హామీఇచ్చారు. ఇందుకు కేంద్రం సానుకూలంగా ఉందన్న పవన్ నిధుల విషయమై చర్చిస్తున్నట్లు తెలిపారు. సముద్రంలో మత్స్య సంపదకు విఘాతం కలిగిస్తున్న పరిశ్రమల వ్యర్థాలు,కాలుష్య నివారణకు ఓ ప్రణాళికతో వస్తానన్న ఆయన అందుకు తనకు 100రోజుల సమయం ఇవ్వాలని కోరారు. అదే సమయంలో పారిశ్రామి కవేత్తలపైకి ఎగదోసే రాజకీయ నేతల వలలో పడొద్దని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

## ప్రతి మండలానికి లైసెన్స్డ్ సర్వేయర్లు

**హైదరాబాద్, అక్టోబర్18:**తెలంగాణ రాష్ట్రంలో భూభారతిఖి చట్టం లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రస్తుతం ఉన్న 350మంది సర్వేయర్లుసరిపోరని అధికారులు పేర్కొన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించడం,సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం,ఆధునిక సర్వే పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం వంటి చర్యలు చేపడుతోంది.శుక్రవారం సచివాలయంలో రెవె న్యూశాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్, సర్వే విభాగం కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌లతో కలిసి ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు.ప్రతి మండలానికి లైసెన్స్డ్ సర్వేయర్లు, సీఎం చేతుల మీదుగా లైసెన్స్ పంపిణీ తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందించడానికి ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్‌ను జతపరచడం తప్పనిసరి కావడంతో సర్వేవిభాగం పాత్రమరింత క్రియాశీలం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు,ఈ నెల19వ తేదీన శిల్పకళా వేదికలో శిక్షణ పొందిన



లైసెన్స్ సర్వేయర్లకు సీఎం చేతుల మీదుగా లైసెన్స్‌లు పంపిణీ చేయనున్నారు.దరఖాస్తు చేసుకున్న పది వేల మందిలో,తొలి విడత శిక్షణ పొందిన ఏడు వేల మందిలో 3,465 మంది అర్హత సాధించారు.రెండో విడత శిక్షణ, నియామకాలురెండో విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు18 నుంచి శిక్షణ ప్రారంభించారు. ఈ నెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రెంటిస్‌షిప్ శిక్షణఉంటుంది.వీరి సేవలు కూడా డిసెంబర్ రెండో వారం నాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు.

## బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి



**న్యూఢిల్లీ, అక్టోబర్18:**భారతదేశంలో బంగారం మరియు వెండి ధరలు ఈరోజు కూడా ఎత్తులోనే కొనసాగుతున్నాయి.అక్టోబర్ 17న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై 100 శాతం సుంకాల నిర్ణయం ఎక్కువ కాలం కొనసాగదని సంకేతాలుఇవ్వడంతో,18/10/25) అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు కాస్త తగ్గినా,ఇప్పటికీ రికార్డు స్థాయిలోనే ఉన్నాయి. అక్టోబర్17న ఔన్సుకు 4,300 దాటిన తర్వాత బంగారం ధరలు 2 శాతం కంటే ఎక్కువగా తగ్గాయి.స్పాట్ గోల్డ్ 4,211.48 వద్ద ట్రేడవుతుండగా,ఫ్యూచర్స్ గోల్డ్ డిసెంబర్ డెలివరీ ధర 4,213.30 వద్ద నిలిచింది.ఈ రోజుధన్తేరస్ సందర్భంగా బంగారంకొనుగోలుకు అనుకూల సమయం అని నిపుణులు సూచిస్తు న్నారు.శనివారం కావడంతో అన్ని ట్రేడింగ్ మార్కెట్లు సోమవారం (అక్టోబర్ 20) వరకు మూసివేయబడ్డాయి.అయినా, ఇండియన్ బులి యన్ అసోసియేషన్ ప్రకారం,ఈ రోజు ఉదయం 8 గంటల వరకూ బంగారం మరియు వెండి ధరలు ఇలా నమోదయ్యాయి.బంగారం, వెండి పెట్టుబడిదారుల సురక్షిత ఆశ్రయంఆర్థిక నిపుణుల ప్రకారం, బంగారం మరియు వెండి పెట్టుబడిదారుల కోసం సురక్షిత పెట్టుబడులుగా భావించబడుతున్నాయి.గత 20ఏళ్లలో >>2

## యుద్ధాలను ఆపడం నాకు చాలా తేలిక..ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబర్18:**ఇప్పటి వరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని చెప్పుకుంటున్న ట్రంప్ ఇప్పుడు తొమ్మిదో యుద్ధాన్ని ముగించడానికి సిద్ధమయ్యారు. పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య జరుగుతున్న వార్ గురించి ట్రంప్ మాట్లాడారు. దానిని పరిష్కరించడం తనకు సులభమైన పనిఅన్నారు.అంతేకాదు లక్షలాది మంది ప్రాణాలను కాపాడటం అంటే తనకు ప్రేమని.నోబెల్ కోసమే తాను యుద్ధాలను ఆపలేదని మరోసారి చెప్పుకున్నారు.శుక్రవారం మీడియా హౌస్‌లో పాక్,ఆఫ్ఘన్ వార్ గురించి మాట్లాడారు.శాంతి విషయంలో ఎప్పుడూముందుంటాను.ట్రంప్‌నాకు నోబెల్ బహుమతి రాలేదు కానీ..శాంతి విషయంలో మాత్రం ఎప్పుడూ వెనకడు గేయని ట్రంప్ మరోసారి ఉద్ఘాటించారు.రువాండా,కాంగోలకు వెళ్ళి అడగండి.తాను పరిష్కరించిన యుద్ధాలన్నీ చూడండి..కావాలంటే రుజువుగా అంటూ చెప్పు కొచ్చారు.నోబెల్ బహుమతి వచ్చిన మహిళ ఎవరో కూడా నాకు తెలియదు.కానీ ఆమెనా గురించి అర్థం చేసుకుంది. అందుకేపీస్‌బహుమతి ప్రకటించగానే నాకుఫోన్ చేసినేను అర్హుడునని చెప్పింది అన్ని ట్రంప్ అన్నారు.అయినా నాకు ఆవిషయాలన్నీ పట్టవని.ప్రాణాలు కాపాడ్డం మీదనే శ్రద్ధవహిస్తానని తెలిపారు. ఇప్పుడు పాకిస్తాన్,ఆఫ్ఘన్‌ల మధ్యయుద్ధంఆపితే.తొమ్మిదవ అవుతుంది.ఇంత వరకు ఏ అధ్యక్షుడూ ఇన్నివార్‌లను ఆపిందిలేదు. బుష్ ఒక యుద్ధాన్ని ప్రారంభించాడు..నేను పది లక్షల ప్రాణాలను కాపాడాను అని ట్రంప్ చెప్పారు.యుద్ధాలను ఆపడం నాకుచాలా తేలిక.ట్రంప్‌యుద్ధాలను ఆపడం నాకుచాలా తేలిక.ట్రంప్‌మరోవైపు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించాల్సిందిగా తమ మధ్య యుద్ధాన్ని ఆపడం స్వాగతించదగినదని అన్నారు.వార్‌లను ఆపిన మొదటి అధ్యక్షుడుట్రంప్ అని కొనియాడారు.ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్తాన్ దాడులుఅయితే పాకిస్తాన్ మాత్రం ఆఫ్ఘనిస్తాన్ విషయంలో చాలా దారుణంగా ప్రవర్తిస్తోంది. కాల్పుల విరమణ అమల్లో చేసతోంది. అర్ధరాత్రి >>2

## ఎసిబి వలలో వరంగల్ మత్స్యశాఖ అధికారులు

**వరంగల్ క్రైం, అక్టోబర్18:**వరంగల్ మత్స్యశాఖ కార్యాలయంలో ఓ సొసైటీ నుంచి 75 వేలు లంచం తీసుకుంటూ జిల్లా అధికారిణి సహా ఫీల్డ్ ఆఫీసర్ పట్టుబడ్డారు. జిల్లా అధికారిణి నాగమణి ఆదేశాల మేరకు లంచం డిమాండ్ చేసిన ఫీల్డ్‌ఆఫీసర్ హరీష్‌ను ఏసీబీఅధికారులు రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు.సొసైటీ అనుమతి కోసం లంచం డిమాండ్ సొసైటీకి అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేసిన అధికారులు,ఆ అనుమతికి సంబంధించి డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు తెలిపారు.ఫీల్డ్ ఆఫీసర్ హరీష్,జిల్లా అధికారిణి నాగమణికి విషయం చెప్పి వారి ఆదేశాల మేరకే డబ్బులు తీసుకుంటున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.వరంగల్ ఎసిబి వలలో




వరంగల్ మత్స్యశాఖ అధికారులు మత్స్యశాఖ కార్యాలయంలో ప్రతీ పనికి లంచం ఇవ్వనిదే పనులు ముందుకు జరగవని బాధితులు ఆరోపిస్తున్నారు.

## ప్రజాస్వామ్య మనుగడలో పోలీసులది కీలకపాత్ర



**హైదరాబాద్, అక్టోబర్18:**ప్రజాస్వామ్య మనుగడలో పోలీసు వ్యవస్థది కీలకపాత్ర అని బిఎస్ఎఫ్ డిజి దల్జీత్ సింగ్ చౌదరి అన్నారు.దేశంలో అన్ని వర్గాలకు సవాల్‌గా మారిన సైబర్‌నేరాల విషయంలో మరింత అప్రమత్తంగా వుండాలని యువ ఐపిఎస్లను ఆయనకోరారు.నగరశివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో శుక్రవారం జరిగిన 77వ బ్యాచ్ ఐపిఎస్ ప్రొబేషనరీ అధికారుల దీక్షాంత్ పరేడ్కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసివారి గౌరవవందనం స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ,నేరాలనివారణ,ఉగ్రవాదులు,తీవ్రవాదుల పీచమణచడంలో పోలీసులపాత్ర ఎనలేనిదని,సాంకేతిక నేరాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థ మరింతగా మెరుగు పడాలని,ఈ విషయంలో టెక్నాలజీని వాడాలని ఆయన తెలిపారు.దేశం అత్యున్నతంగా వుండేందుకు ఐపిఎస్లు పాటుప >>2

## పండగ రద్దీతో నిలువున దోచుకున్న క్యాబ్ డ్రైవర్లు



**హైదరాబాద్, అక్టోబర్18:**తెలంగాణలో బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టడంతో ప్రజా రవాణా తీవ్రంగా ప్రభావితమైంది.బస్సులు చాలాసార్లు నిలిచిపోతూ, కొన్ని మాత్రం డిపోలకే పరిమితం అయ్యాయి.జేబీఎస్, ఎంజీబీఎస్ బస్టాండ్లు బస్సులేక బోసిపోయాయి. బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు భారీ సంఖ్యలో ఉన్నారు, అయితే కొంతమంది అనేకగంటల పాటు వేచిఉండాల్సి వచ్చింది.బంద్ కారణంగా బస్సులు నిలిచిపోవడం,క్యాబ్ భారం పెరగడం ఉప్పల్ డిపో నుంచి బస్సులు వెలువడకపోవడం వల్ల బస్టాండ్లలో క్యాబ్‌ల సంఖ్య గణనీయంగా పెరిగింది.బస్సులు నడవకపోవడంతో క్యాబ్ డ్రైవర్లు భారం పెంచి,సాధారణంకంటే ఎక్కువ చార్జీలు >>2

## కొనసాగుతున్న బీసీ సంఘాల రాష్ట్ర బంద్

>> అన్ని కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయాయి. విద్యాసంస్థలు, వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. బంద్‌ను శాంతియుతంగా నిర్వహించాలని, ప్రజలు సహకరించాలని బీసీ నాయకులువిజ్ఞప్తిచేశారు. మరోవైపు, ప్రభుత్వంచట్టం, శాంతిభద్రతలపరిరక్షణకోసంభారీగాపోలీసులుమోహరించింది. బీసీ రిజర్వేషన్లపై తుది నిర్ణయం ఎప్పుడు వస్తుందన్న ఆసక్తి రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది.

## మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి

>> బంగారం ధరలు 7,638 (2005లో) నుండి 1,00,000 పైగా (2025లో) పెరిగి 1,200 వృద్ధిని సాధించాయి. ఈ కాలంలో 16 ఏళ్లలో బంగారం పాజిటివ్ రిటర్న్లు ఇచ్చింది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధరలు31 పెరిగాయి. వెండి ధరలు కూడా బలంగా నిలబడ్డాయి. గత కొన్ని నెలలుగా కిలోకు 1లక్ష పైగా కొనసాగుతూనే ఉన్నాయి. గత 20 ఏళ్లలో వెండి ధరలు 668 పెరిగినట్టు రికార్డులు చూపిస్తున్నాయి.

## యుద్ధాలను ఆపడం నాకు చాలా తేలిక..ట్రంప్

>> వైమానికి దాడులు పాల్పడుతూ చాలా మంది ప్రాణాలను బలి తీసుకుంటోంది. తాజాగా నిన్న పాక్ చేసిన ఎయిర్ స్ట్రైక్‌లో ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్లతో సహా ఎనిమిది మంది చనిపోయారు. వచ్చే నెలలో పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగే ట్రైసీరీస్ కోసం క్రికెటర్లు పాకిస్తాన్ సరిహద్దులోని తూర్పు పాక్టికా ప్రావిన్స్‌లోని ఉర్గున్ నుంచి షరానాకు ప్రయాణించారని ఆఫ్ఘనిస్తాన్ బోర్డు తెలిపింది. వారు ముగ్గురూ బీర్, సిబ్ఘతుల్లా, హరూన్‌లని వెల్లడించింది. వీరితో పాటూ దాడిలో మరో ఐదుగురు వ్యక్తులు కూడా మరణించారు. ఉర్గున్‌లో క్రికెటర్లు అందరూ కలుస్తారని తెలిసే పాకిస్తాన్ దా చేసిందని తాలిబన్లు ఆరోపిస్తున్నారు.

## ప్రజాస్వామ్య మనుగడలో పోలీసులది కీలకపాత్ర

>> డాలని ఆయన కోరారు. సామాన్యులు, పీడిత ప్రజల అభ్యున్నతి వారి భద్రత కోసం ఐపిఎస్లు మరింత నిబద్ధతో కృషి చేయాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల నివారణలో టెక్నాలజీని మరింత వాడుకోవాలని, నేరగాళ్ల పీచమణిచేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. నక్సలిజం, టెర్రరిజంను అంతమొందించడంలో ఐపిఎస్ అధికారులు ఇప్పటికే సుశిక్షుతులయ్యారని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన సూచించారు. పోలీసింగ్ అంటే ఒక వృత్తి కాదని, త్యాగం, సేవలకు గుర్తింపు అని ఆయన అన్నారు. యువ ఐపిఎస్ల ముందు ఎన్నో కఠిన సవాళ్లు వున్నాయని, వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు లో పోలీసింగ్ స్మార్ట్ పోలీసింగ్గా వుండాలని, సున్నితమైనదిగా వుండాలని, ప్రజల మనస్సులను గెలిచేలా వుండాలని బిఎస్ఎఫ్ డిజి తెలిపారు. నక్సల్స్ విషయంలో దేశ వ్యాప్తంగా పోలీసు శాఖ ఇటీవల కాలంలో మంచి ఫలితాలను సాధించడంపై ఆయన సంతృప్తి చెందారు. దేశంలో వ్యవస్థీకృత నేరాలు పోలీసులకు సవాళ్లు విసురుతున్నాయని, వీటి నివారణలో పోలీసులు మరింత రాటుదేలాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగా మారిన పలు రకాల నేరాల విషయంలో మరింత పరిణతి సాధించాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాల స్మగ్లింగ్ విషయంలో పోలీసులు మరింతగా పురోగతి సాధించాల్సిన అవసరం వుందని, డ్రగ్స్ ను సమూలంగా అంతం చేయాలని ఆయన తెలిపారు న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా క్రిమినల్ జస్టిస్ విషయంలో ఐపిఎస్ లు పట్టు సాధించాలని, దేశాన్ని ఐక్యంగా వుంచేందుకు నాడు సర్దార్ వల్లభ బాయి పటేల్ తొలి కేంద్ర హోం మంత్రిగా చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తుతించారు. అప్పట్లో సర్దార్ పటేల్ చేసిన అవిరళ కృషి వల్లే నేడు భారత దేశం ఉన్నతంగా వుందని ఆయన కొనియాడారు. 190 మంది అధికారులు పాల్గొన్న ఈ దీక్షాంత్ పరేడ్లో 174 మంది ఐపిఎస్ అధికారులు కాగా 16 మంది విదేశీ అధికారులున్నారు. వీరిలో 62 మంది మహిళలు వున్నారు. దీక్షాంత్ వరేడ్కు తమిళనాడు కేడర్కు చెందిన అంజిత్ నాయర్ నాయకత్వం వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దల్జీత్ సింగ్ చౌదరి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభకనబరచి బెస్ట్ ఆల్ రౌండర్గా నిలిచిన పరేడ్ కమాండర్ అంజిత్ నాయర్కు బెస్ట్ క్యాడర్ అవార్డుతో పాటు కత్తిని బహుకరించారు. ఆయనతో పాటు శిక్షణలో ప్రతిభ కనబరచిన మరికొందరు ఐపిఎస్ అధికారులకు బిఎస్ఎఫ్ డిజి ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిపి శివధర్ రెడ్డితో అకాడమి డైరక్టర్ అమిత్ గార్గ్ సహా సిబిఐ, ఐబి డైరక్టర్లు, త్రివిధ దళాలకు చెందిన అధిపతులు, విశ్రాంత పోలీసు, రక్షణ బలగాల అధిపతులు, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో ఐపిఎస్ల దీక్షాంత్ పరేడ్‌ఆహుతులనుఅలరించింది.

## పండగ రద్దీతో నిలువున దోచుకున్న క్యాబ్ డ్రైవర్లు

>> వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, సాధారణంగా ఉప్పల్ నుండి హనుమకొండకు రూ.300 మాత్రమే తీసుకునే క్యాబ్ డ్రైవర్లు, బంద్ నేపథ్యంలో ఇప్పుడు రూ.700 వసూలు చేస్తున్నారు. దీని వల్ల దీపావళి పండుగకు సొంతూరు వెళ్ళే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూబ్లీ బస్ స్టేషన్‌లో కూడా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వీకెండ్ సెలవులు, దీపావళి పండుగతో బస్టాండ్లలో క్యూలు ఎక్కువగా ఏర్పడ్డాయి. ముందస్తు సమాచారం లేక బస్టేషన్‌లో వచ్చిన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉంటున్నట్లు సమాచారం.

## తొలి వన్డే సిరీస్ రేపే ప్రారంభం



**పెర్త్ స్టేడియం, అక్టోబర్18:** భారత్ మరియు ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ రేపు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కి ముఖ్యమైన ప్రారంభోత్సవం సందర్భంగా, రెండు దేశాల కెప్టెన్లు శుభ్‌మాన్ గిల్ (భారత్) మరియు మిట్చ్ మార్ష్ (ఆస్ట్రేలియా) ప్రత్యేకంగా ట్రోఫీ లాంచ్ చేశారు. ఫొటోలకు పోజులిచ్చి, సిరీస్ విజయాలపై దృష్టి సారించిన ఇద్దరు కెప్టెన్లు, మీడియాకు కొంతమేర భావనలను పంచుకున్నారు. గిల్ కెప్టెన్గా తన తొలి వన్డే సిరీస్‌ను పరిగణిస్తున్నాడు, కాబట్టి అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు అందరి దృష్టి ఆయనపై నిలిపి ఉంచారు. భారత్ జట్టు రేపు పెర్త్ వేదికగా తొలి వన్డే ఆడనుంది. ఆస్ట్రేలియా పిచ్‌లు, ముఖ్యంగా బౌన్సీ పిచ్లు, గిల్ సారథ్యానికి సవాలుగా ఉంటాయని ఆశాజనకంగా అనిపిస్తోంది. ఆస్ట్రేలియా పిచ్‌లకు అనుగుణంగా భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో కొన్ని మార్పులు చేయవచ్చని సూచనలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ మరియు బౌలర్లు పిచ్ పరిస్థితులకు సర్దుబాటు చేసుకోవడం అత్యంత కీలకం. ఇక ఈ సిరీస్‌లో ఫ్యాన్స్ మరియు విశ్లేషకులు ఎక్కువగా శివీరివీ (రోహిత్ శర్మ – కోహ్లీ) జోడిపై దృష్టి పెట్టారు. రోహిత్ శర్మ మరియు విరాట్ కోహ్లీ మిడ్‌ఆర్డర్‌లో భారత బేటింగ్ స్థిరత్వానికి కీలకం. వీరి ప్రదర్శన భారత జట్టు విజయానికి మలుపు తిరగగలదు. ప్రత్యేకంగా, కోహ్లీ ఫిట్‌నెస్, రోహిత్ ఫామ్ వంటి అంశాలు ఈ సిరీస్‌లో కీలక పాత్ర పోషిస్తాయి. వన్డే వరల్డ్ కప్‌లో చోటు సంపాదించుకోవడానికి భారత్, ఆస్ట్రేలియా ఆటగాళ్లకు ఈ సిరీస్ అత్యంత కీలకం. ప్రతి ఆటగాడికి ప్రదర్శన ప్రాముఖ్యత కలిగిన ఈ సిరీస్‌లో, ట్రోఫీ సాధన మాత్రమే కాదు, వచ్చే అంతర్జాతీయ మ్యాచ్‌లకు కాంఫిడెన్స్ పెంపొందించడం కూడా లక్ష్యం. రేపటి మ్యాచ్‌లో మిడ్‌ఆర్డర్, ఓపెనర్లు, బౌలింగ్ యూనిట్‌లు ఎలా ప్రదర్శిస్తాయో అనేది అభిమానులకు ఆసక్తికర అంశం. సిరీస్ ప్రారంభోత్సవం సందర్భంగా ఫొటోషూట్, ట్రోఫీ లాంచ్ ఘట్టాలు మీడియాకు ఆసక్తికర క్షణాలు అందించాయి. కెప్టెన్లహర్ష భరితభావన, ఆటగాళ్ల ఉత్సాహం రేపటితొలివన్డేకు చైతన్యాన్ని తీసుకువస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ ఫ్యాన్స్‌కోసం రేపటి మ్యాచ్ ఒకఅతి ఉత్సాహకర క్షణంగా నిలవనుంది.

## హైదరాబాద్‌లో స్టార్టప్ సమ్మిట్

**హైదరాబాద్, అక్టోబర్18:** హైదరాబాద్‌లో పారిశ్రామిక రంగాన్ని, స్టార్టప్‌ల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్ జరగనుంది. ఈ సదస్సు అక్టోబర్ 31 మరియు నవంబర్ 1 తేదీల్లో మాదాపూర్ హైటెక్స్‌లో రెండు రోజులపాటు జరుగుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవస్థాపక సంఘం అయినలో భాగంగా టీఐఈ హైదరాబాద్ ఈ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. 500కు పైగా స్టార్టప్‌లు, 25 పెట్టుబడి సంస్థలు పాల్గొననున్నారు ఈ సమ్మిట్‌లో దేశీయ, అంతర్జాతీయ స్థాయిలోని వెంచర్ క్యాపిటల్ సంస్థలు, ఏంజెల్ ఇన్వెస్టర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ సహా 25కు పైగా పెట్టుబడి సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. దాదాపు1,500 మందికి పైగా పారిశ్రామికులు, విధాన నిర్ణేతలు, వ్యవస్థాపకులు, అలాగే 500కిపైగా స్టార్టప్ కంపెనీలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ డీప్ టెక్, లైఫ్ సైన్సెస్, హెల్త్‌టెక్, ఫిన్‌టెక్, తయారీ, డిఫెన్స్ ఏరోస్పేస్ వంటి 20ప్రధాన రంగాలపై చర్చలు జరుగుతాయి. అవార్డులు మరియు అవకాశాలు సదస్సు సందర్భంగా వ్యవస్థాపకతలో విశేష కృషి చేసిన వారికి ౖగిని ఎక్సలెన్స్ అవార్డుల్లు, మరియు తెలంగాణలోని అత్యంత ఆశాజనకమైన 50 స్టార్టప్‌లకు ౖగిని 50 అవార్డుల్లు ప్రదానం చేయనున్నారు. స్టార్టప్ నిధుల సేకరణ 160 పెరిగి 571 మిలియన్‌కి చేరిన నేపథ్యంలో, ఈ సదస్సు మరింత ప్రాధాన్యతను పొందింది.

## ఉగ్ర కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండండి



**సత్యసాయిజిల్లా, అక్టోబర్18:** ప్రజలు ఉగ్ర కార్యకలాపాలపై ప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలియజేశారు. పాకిస్తాన ఎస్ ఐ ఆధారిత జైష్ ఎ మొహమ్మద్‌కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్లలో సభ్యుడిగా ఉన్న ఉత్తర్ ప్రదేశ్ నివాసి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నివాసి తౌఫీక్‌అల్ శ్రీకం లను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, గతంలో ధర్మవరం పట్టణానికి చెందిన కోత్వాల్ నూర్ మొహమ్మద్ (42) పాకిస్తాన్ ఆధారిత జైష్ ఎ మొహమ్మద్ (జేఈఎం) కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్లలో సభ్యుడిగాఉంటూ, భారతీయభూభాగం లో రాడికల్/జిహాది కార్యకలాపాలలో పని చేస్తుండడం తో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పాకిస్తాన్ లోని జిహాది కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండి భారతదేశం వ్యతిరేక చర్యలు చేపట్టే యత్నాలు చేస్తారని గుర్తించడం జరిగిందన్నారు. మరింత దర్యాప్తులో, ఇంటెలిజెన్స్ సమాచారంపై ఆధారపడి, మరొక ఇద్దరు జిహాది సభ్యులను గుర్తించామని, ఉత్తర్ ప్రదేశ్ నుండి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నుండి తౌఫీక్ 13.10.2025 5, 2 పోలీస్ బృందాలు, ఉత్తర్ ప్రదేశ్ పోలీస్సహకారంతో అమ్రోహా లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సాజాద్ హుస్సైన్ (ఎ2) ను అరెస్టు చేశారన్నారు. అతను జామా మదరాసలో ఆలిం కోర్సు చేస్తున్నాడని, అతని వద్ద నుండి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ మరియు జిహాది మెటీరియల్ స్వాధీనము చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా జంపర్వా లోని సజాద్ హుస్సైన్ నివాసం ఉంటున్న ఇంటి నుండి ఒక సింగిల్ బారెల్ రైఫిల్ కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిహాదీ మెటీరియల్, ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం ఇది అతని బంధువుది అని, సదరు ఆయుధంను జిహాదీ కార్యాక్రమాలను ఉపయోగించేవారని (13.10.2025) ఏపీ పోలీస్ మరియు మహారాష్ట్ర ఏటిఎస్ బృందాలు రైడ్లు నిర్వహించి తౌఫీక్ ఆలమ్ షేక్ (ఎ3) ను నాసిక్, మలేగావుల్లో అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు సమయంలో ఎల్రక్టానిక్ పరికరాలు మరియు జిహాది మెటీరియల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్తాన్లో ఉన్న జైష్ ఆధారిత వాట్సాప్ గ్రూప్లు, చానల్స్ లలో క్రియాశీలక సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. వీరు జే ఈ ఎం ఆపరేటర్లతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి తల్లా భాయ్ (మోలానా మసూద్ అజార్ సోదరుడుచీఫ్ ఆఫ్ జే ఈ ఎం అండ్ అదర్స్), యువతను జిహాది కోసం రాడికలైజ్ చేస్తూ, వారు పాకిస్తాన్లో మిలటరీ శిక్షణ తీసుకొని భారతదేశం పై యుద్ధం చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు ముద్దాయి లను అరెస్టు చేసి, స్థానిక న్యాయస్థానాల్లో హాజరు పరచిన అనంతరము ట్రాన్సిట్ వారంట్లపై వారిని ధర్మవరంకు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో న్యాయస్థానాల్లో జుడీషియల్ రిమాండ్ కోసం కు పంపడం జరుగుతుందన్నారు. భారత దేశం లో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) ఇంకా వీటి యొక్క ప్రతినిధులు ఇంకా ఇతర నిషేదిత సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, సామాజిక సేవ పేరుతో ఉగ్రవాద (జిహాది) కార్యాకలాపాలను సాగిస్తున్నారని, యువతను ఉగ్రవాదులుగా చేస్తున్నారన్నారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలి



**హైదరాబాద్, అక్టోబర్18:** తెలంగాణ రాష్ట్రంలో మత్తు పదార్థాల వ్యసనాన్ని పూర్తిగా అరికట్టాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రజలందరూ సహకరించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ఉంటేనే ఈ లక్ష్యాన్ని వేరుకోగలమని ఆయన అన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై పోరులో పోలీసు, ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ మేరకు శుక్రవారం సెక్రటేరియట్‌లో రెండు శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ట్రీట్‌మెంట్, అవగాహన కార్యక్రమాలు రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యల గురించి టీఏఎన్బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య మంత్రికి వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటైన వారిని గుర్తించి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి, ఆ తర్వాత డీఅడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు, టీచరు జాగ్రత్తలు తీసుకోవాలని, వారిలో వచ్చే ప్రవర్తన మార్పులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని మంత్రి సూచించారు. స్కూళ్లు, కాలేజీలు, హాస్పిటళ్లలో రెగ్యులర్ కార్యక్రమాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తల ద్వారా గ్రామాల్లోనూ విస్తృతంగా ప్రచారం జరగాలని ఆయన సూచించారు. డీఅడిక్షన్ సెంటర్ల బలోపేతంఅన్ని విద్యా సంస్థల్లో యాంటీ నార్కోటిక్స్ వింగ్స్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. డ్రగ్స్ వినియోగం నుంచి బయటపడేసేందుకు అవసరమైన డీఅడిక్షన్ సెంటర్లను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని టీచింగ్ హాస్పిటళ్లలో డీఅడిక్షన్ వార్డులు ఏర్పాటు చేశామని, ఎర్రగడ్డలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ప్రాంగణంలో అత్యాధునిక వసతులతో డీఅడిక్షన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటైన పిల్లలను తల్లిదండ్రులే డీఅడిక్షన్ సెంటర్లకు తీసుకురావాలని, ఆలస్యం చేస్తే వారి ఆరోగ్యం మరింత పాడయ్యే ప్రమాదం ఉంటుందని మంత్రి హెచ్చరించారు. బాధితులకు పూర్తి ఉచితంగా కౌన్సెలింగ్, చికిత్స అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కురుక్షేత్ర నెట్‌ఫ్లిక్స్ సమీక్ష మహాభారత యుద్ధం ఆధారిత యానిమేటెడ్ సిరీస్



**టాలీవుడ్, అక్టోబర్18:** యానిమేషన్ ప్రపంచంలో కొత్త మైలురాయిగా నిలిచే ప్రయత్నం చేసింది నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన కురుక్షేత్ర"సిరీస్. మహాభారతం లోని యుద్ధ ఘట్టాల ఆధారంగా రూపొందిన ఈ సిరీస్, ఇప్పటివరకు పెద్దగా స్క్రీన్ పై చూపని కోణాలను ఆకర్షణీయంగా చూపిస్తుంది. మొత్తం 18 ఎపిసోడ్స్‌లో 9 ఎపిసోడ్స్ ప్రస్తుతం స్ట్రీమింగ్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ సిరీస్ పూర్తి మహాభారత కథ కాకుండా, పాండవులు–కౌరవుల మధ్య జరిగిన మహా సంగ్రామం కురుక్షేత్రం పై మాత్రమే దృష్టి సారిస్తుంది. పాండవులు తమ రాజ్యానికి గల హక్కులు తిరిగి పొందడానికి చేసిన యత్నాలు, దుర్యోధనుడి అహంకారం, శ్రీకృష్ణుడి హితబోధ ఈ అంశాలన్నీ సిరీస్ లో ఆకర్షణీయంగా చూపబడ్డాయి. యుద్ధానికి ముందు, మధ్య, చివరలోని సంఘటనలు కథనాన్ని మరింత రసవత్తరంగా తీసుకెళ్తాయి. కే ర్యాంప్ ట్విట్టర్ రివ్యూ కిరణ్ అబ్బవరం ఎనర్జీ అద్భుతం పాజిటివ్ పాయింట్స్: భారతీయ యానిమేషన్ స్థాయిలో ఇంత పెద్ద పీరియాడిక్ సిరీస్ ప్రయత్నించడం ఒక పెద్ద విషయం. కథలోని ప్రతి ఎపిసోడ్ ను దర్శకుడు డీటైల్ గా తీసుకెళ్లారు. ముఖ్యంగా భీష్ముడు, అర్జునుడు, అభిమన్యుడు, ద్రోణాచార్యుడు, ఘటోత్కచుడు వంటి పాత్రలతో కూడిన ఎపిసోడ్స్ అద్భుతంగా తెరకెక్కించబడ్డాయి. యుద్ధ సన్నివేశాలు, వ్యూహాలు, భావోద్వేగాలు అన్నీ సహజంగా అనిపిస్తాయి. కృష్ణుడు మరియు అర్జునుడి మధ్య ఉన్న సంభాషణలు ప్రత్యేక ఆకర్షణ. గీతా"లోని ఆత్మసూత్రాలు ఈసిరీస్‌లోఅద్భుతంగామిళితమయ్యాయి. అర్జునుడికి కృష్ణుడు ఇచ్చిన హితబోధ, విశ్వరూప దర్శనం సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. మైనస్ పాయింట్స్: కొన్ని చోట్ల నేరేషన్ కొంచెం నెమ్మదిగా అనిపిస్తుంది. యానిమేషన్ క్వాలిటీ కూడా కొన్నిచోట్ల సహజంగా కాకుండా పెయింటింగ్ స్టైల్ లా కనిపిస్తుంది. అలాగే యుద్ధ సన్నివేశాలకు కావలసినబ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఇంపాక్ట్ గా ఉంటే బావుండేది. టెక్నికల్ అంగాలు: నిర్మాణ విలువలు బాగున్నాయి. డబ్బింగ్ సరిగ్గా కుదిరింది. దర్శకుడు ఉజాన్ గంగూలీ తీసుకున్న దిశ, కంటెంట్ పై చూపిన క్లారిటీ మెప్పిస్తుంది. మొదటి 9 ఎపిసోడ్స్ లోనే కురుక్షేత్ర యుద్ధం 14 రోజుల వరకూ చూపించడం అతని ప్లానింగ్ కి ఉదాహరణ. తీర్పు: మొత్తం మీద "కురుక్షేత్ర"యానిమేటెడ్ సిరీస్ తప్పక చూడదగినది. యాక్షన్, ఎమోషన్, ఇతిహాసం అన్నీ సమతుల్యంగా ఉండే ఈ సిరీస్, మన పురాణ గాథలపై కొత్త ఆసక్తి కలిగిస్తుంది. కొద్ది లోపాలు పక్కన పెడితే, ఇది భారతీయ యానిమేషన్‌కి ఒకమంచి మైలురాయిఅని చెప్పవచ్చు.

## కే ర్యాంప్ ట్విట్టర్ రివ్యూ కిరణ్ అబ్బవరం ఎనర్జీ అద్భుతం




**టాలీవుడ్, అక్టోబర్18:** గత సంవత్సరం దీపావళి సందర్భంగా క సినిమాతో మంచి హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం, ఈసారి కే ర్యాంప్ అనే కొత్త కాన్సెప్ట్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అయితే ఈ సినిమా ఎలాఉంది? ప్రీమియర్ షోస్ చూసిన ఎన్నారై ఆడియన్స్ ఏంఅంటున్నారు? సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉందో చూద్దాం. సీరియస్ సబ్జెక్ట్‌కి కామెడీ టచ్! ఈ సినిమాతో జైన్స్ నాని దర్శకుడిగా పరిచయం అయ్యాడు. తొలి చిత్రానికే ఆయన సీరియస్ టాపిక్‌ని ఎంచుకున్నారు. పీటీఎస్డీ నేపథ్యంలో కథ సాగుతుందట. అయితే, ఆ సీరియస్ ఇష్యూ చుట్టూ రాసిన కామెడీ సీన్లు ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేశాయట. ముఖ్యంగా వన్‌లైనర్ పంచ్ డైలాగ్స్ బాగానే పడ్డాయని ట్విట్టర్ రివ్యూలు చెబుతున్నాయి. డబుల్ మీనింగ్ డైలాగ్స్‌పై మిక్స్డ్ టాక్ టీజర్ విడుదలైనప్పటి నుంచే "కే ర్యాంప్‌"లో డబుల్ మీనింగ్ డైలాగ్స్ ఎక్కువగా ఉన్నాయని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. సినిమాలో కూడా ఆ డోస్ తగ్గలేదట. కొందరు ఆడియన్స్ బూతు డైలాగ్స్ తగ్గించి ఉంటే ఇంకా బావుండేది" అని కామెంట్లు చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం "కామెడీ ఫ్లోలో అవి పెద్దగా ఇబ్బంది పెట్టలేదు" అని అంటున్నారు. ఔట్‌డేటెడ్ టెంప్లేట్ కానీ ఫన్ వర్కవుట్ అయ్యింది! కొంతమంది ప్రేక్షకులు సినిమా టెంప్లేట్ పాతదిగా అనిపించిందని చెబుతుండగా, మరికొందరు మాత్రం "ఫస్ట్ హాఫ్ స్లోగా ఉన్నా, సెకండ్ హాఫ్ ఎంజాయ్ అయ్యింది" అంటున్నారు. కామెడీ పోర్షన్స్ బాగానే వర్కవుట్ అయ్యాయని, కిరణ్ అబ్బవరం ఎనర్జీ సినిమా హైలైట్ అని పేర్కొంటున్నారు. పర్ఫార్మెన్సెస్ బాగున్నాయంటున్నారుకిరణ్ అబ్బవరం యాక్టింగ్ బాగుందని, తండ్రిగా సాయి కుమార్ తన స్టైల్‌లో ఆకట్టుకున్నాడని, సీనియర్ నరేష్–వెన్నెల కిశోర్ కామెడీ సినిమా మొత్తాన్ని లైట్ చేసిందని ట్వీట్లు చెబుతున్నాయి. వీరి సీన్స్ థియేటర్‌లో మంచి లాఫ్టర్ తెప్పించాయట. ట్విట్టర్‌లో టాక్ ఇలా ఉంది మొత్తానికి, సోషల్ మీడియాలో చూస్తే "కే ర్యాంప్‌"కు మిక్స్డ్ టు పాజిటివ్ టాక్ వస్తోందని చెప్పొచ్చు. కామెడీ వర్కవుట్ అయిందని చాలామంది ట్వీట్లు చెబుతుండగా, కొన్ని డైలాగ్స్‌పై విమర్శలు వినిపిస్తున్నాయి.

## భక్తులు దళారులను నమ్మకండి..టీటీడీ

**తిరుమల, అక్టోబర్18:** తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోసగాళ్ల పద్ధతులు, ఆర్థిక నష్టం ఈ మోసగాళ్లు తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## జటాధర ట్రైలర్ రిలీజ్




**టాలీవుడ్, అక్టోబర్18:** యంగ్ హీరో సుధీర్ బాబు నటించిన మైథలాజికల్ హారర్ థ్రిల్లర్ జటాధర ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేశ్ బాబు విడుదల చేశారు. ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో విడుదలైన క్షణాల్లోనే విపరీతమైన స్పందనను పొందింది. సినిమా విజువల్స్, నేపథ్య సంగీతం, గ్రాఫిక్స్ అన్నీ అత్యున్నత స్థాయిలో ఉండటం విశేషం. మహేశ్ బాబు ట్రైలర్ విడుదల సందర్భంగా సినిమా బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జటాధర ట్రైలర్ అద్భుతంగా ఉంది, సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. థలో మైథలాజికల్ టచ్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ట్రైలర్ ప్రకారంకథలో ధన పిశాచి అనే పురాతన ఆత్మ, దానిని ఎదుర్కొనే ఘోస్ట్ హంటర్‌గా సుధీర్ బాబు పాత్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక మహిళ నిధికోసం ధన పిశాచిని మేల్కొల్పడం, ఆ పిశాచి శిశువు బలి కోరడం, దాన్ని ఆపేందుకు సుధీర్ బాబుచేసిన పోరాటం ఇవే కథ యొక్క కేంద్రాంశాలు. బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఈ చిత్రంతో తెలుగుతెరకు పరిచయమవుతున్నారు. ఆమె ధన పిశాచి పాత్రలో శక్తివంతమైన, భయానకమైన విలన్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల జటాధర చిత్రాన్ని వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. జీ స్టూడియోస్, ఉమేష్ కే.ఆర్. బన్సల్, ప్రేరణ అరోరాసంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈతెలుగు–హిందీ ద్విభాషా చిత్రం నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## తెలుగు రాష్ట్రాలలో స్వల్ప భూ ప్రకంపనలు

**హైదరాబాద్, అక్టోబర్18:** ఇటీవల తెలుగు రాష్ట్రాలలో స్వల్ప భూ ప్రకంపనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. గతంలో తెలంగాణలోని ములుగు ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీని ప్రభావం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి వంటిప్రాంతాలలో కూడా కనిపించింది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే. జపాన్ దేశం నోటోద్వీపకల్పంలో 7.6 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. దీంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగింది. అలాగే, ఆఫ్ఘనిస్తాన్ కూడా గతంలో వరుస భూకంపాల ధాటికి వేలాది మంది ప్రాణాలు కోల్పోవడం, ఇళ్లు ధ్వంసం కావడం వంటి విషాదాలను చూసింది. తాజాగా భారత్‌లో కూడా స్వల్ప భూకంపం సంభవించింది. భూమి కంపించినప్పుడు వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు (భవనాల నుండి దూరంగా ఉన్న బహిరంగ ప్రదేశాలు) వెళ్లడం, లేదా పటిష్టమైన వస్తువుల కింద ఆశ్రయం పొందడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

